బాధిత కుటుంబానికి రుణమాఫీ చెక్కు అందజేత

రుణమాఫీ చెక్కును అందిస్తున్న సొసైటీ చైర్మన్ ఉపేందర్

లింగాలఘనపురం, డిసెంబర్ 29 : కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరు చేసిన రుణమాఫీ చెక్కును కళ్లెం సొసైటీ చైర్మన్ శుక్రవారం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన జిల్లెల శంభారెడ్డి సొసైటీలో రుణం తీసుకున్నాడు. గత కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ పథకంలో రూ.95,872 మంజూరు చేసింది. అప్పటి నుంచి శంభారెడ్డి అనారోగ్యంతో మంచం పట్టడంతో డబ్బును తీసుకోలేక పోయాడు. ఐదు రోజుల క్రితం శంభారెడ్డి మృతి చెందడంతో సొసైటీ అధ్యక్షుడు బుషిగంపల ఉపేందర్ జిల్లా అధికారులతో మాట్లాడి మృతుడి సతీమణి శకుంతల పేర చెక్కును మార్పించి శుక్రవారం అందించారు. కష్టకాలంలో గత కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ నిధులు మంజూరు చేయడంతో లబ్ధిదారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బుషిగంపల ఉపేందర్, వైస్ చైర్మన్ చౌదరపెల్లి విజయభాస్కర్, డైరెక్టర్లు ఏలె మూర్తి, తిప్పారపు గణేశ్, బండ కుమార్,నర్ర ప్రతాప్‌రెడ్డి, మబ్బు రాములు, చాపల మల్లయ్య, సీఈవో మబ్బు మల్లేశం పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

నర్మెట, డిసెంబర్ 29: మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు పార్నంది సతీశ్‌శర్మ, సాహితీశర్మ నేతృత్వంలో వేంకటేశ్వరుడు, లక్ష్మీదేవి, ఆలువేలు మంగమ్మ కల్యాణ వేడుకలను జరిపించారు. నర్మెటకు చెందిన సీహెచ్ వసంత వెంకటరాంరెడ్డి దంపతులు సీతరామచంద్రస్వామి, అంజనేయస్వామి విగ్రహాలను ఆలయానికి అందించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రాజమణి , శ్రీనివాస్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లి కూతురుకు పుస్తెమట్టెలు అందజేత

దేవరుప్పుల, డిసెంబర్ 29: మండలంలోని పెదమడూరు గ్రామానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ తన కుటుంబ సభ్యుల ద్వారా శుక్రవారం పేద కుటుంబంలో పెళ్లి జరుగుతుండగా పెళ్లి కూతురికి పుస్తె మట్టెలు అందించి ఆదర్శంగా నిలిచారు. పెదమడూరుకు చెందిన గనుపాక యాకమ్మ–యాదయ్య దంపతుల కూతురు పల్లవి వివాహం జరుగుతుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి సూచనల మేరకు శ్రీకాంత్‌గౌడ్ కుటుంబం వారికి పుస్తె మట్టెలు అందించారు. కార్యక్రమంలో బబ్బూరి యాదగిరి, కారుపోతుల శ్రీనివాస్, ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేశ్, మాజీ ఎంపీటీసీ జోగు భిక్షపతి, నాయకులు గొడిశాల వెంకన్న, బబ్బూరి రవి,పెదగోని శ్రీనివాస్, బబ్బూరి శ్రీహరి, శ్రీను, శ్రీకాంత్‌గౌడ్ యువసేన బోరెం నరేందర్, చంద్రగిరి సంపత్ పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో 'వికసిత భారత్'

బచ్చన్నపేట, డిసెంబర్ 29 : మండలంలోని లక్ష్మాపూర్‌లో శుక్రవారం వికసిత భారత్ గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ నూకల నవ్యా నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని అధికారులను కోరారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వవిప్ ఐలయ్యను కలిసిన కుర్మ సంఘం నేతలు

ప్రభుత్వవిప్‌ను సన్మానిస్తున్న కుర్మ సంఘం నేతలు

బచ్చన్నపేట, డిసెంబర్ 29 : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మండలంలోని కుర్మ సంఘం నాయకులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్టలో ఉన్న ఐలయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ పదవి కుర్మలకే కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మల్ల సిద్దిరాములు, బేజాడి సిద్ధులు, జంగిడి సిద్ధులు, ఎంటె శ్రీను, కరికె కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

- రెండో రోజు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 18,309 దరఖాస్తుల స్వీకరణ
- పరిశీలించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వాకాటి కరుణ, జిల్లా కలెక్టర్ శివలింగయ్య

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రజాపాలన దరఖాస్తు ఫారంను పరిశీలిస్తున్న వాకాటి కరుణ, కలెక్టర్ శివలింగయ్య

జనగామ రూరల్, డిసెంబర్ 29: ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం కొనసాతున్నది. రెండో రోజు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 18,309 దరఖాస్తులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ సీఈవో అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం జనగామ మండలంలోని గానుగుపహాడ్, పెద్దపహాడ్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. గానుగుపహాడ్‌లో దరఖాస్తు చేసుకున్న పలువురికి రసీదులు అందజేశారు. ఈసందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు దరఖాస్తు ఫారాల కొరత లేకుండా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చౌడేశ్వరి, తహసీల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపీవో ఉప్పగల్లు సంపత్ కుమార్, సర్పంచులు శానబోయిన శ్రీనివాస్, గుండా శ్రీల త, ఎంపీటీసీలు గద్ద చంద్రశేఖర్, రెడ్డబోయిన పద్మబాలస్వా మి, ఉప సర్పంచ్ రెడ్డబోయిన రవీందర్, అధికారులు భిక్షపతి, అనిల్, సౌమ్య, పంచాయతీ కార్యదర్శి దిలీప్ రెడ్డి, నా యకులు సిద్ధులు, కాల్‌రాం, సంతోష్, పాషా పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల కోసం ప్రజాప్రాలన గ్రామసభలు గ్రామాల్లో కొనసాగుతున్నాయి. శుక్రవారం బచ్చన్నపేట మండలం బండనాగారం, లక్ష్మాపూర్, పోచన్నపేటలో నిర్వహించిన సభల్లో అదనపు కలెక్టర్ సుహాసిని పాల్గొన్నారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం కోసం ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కొత్తగా రేషన్‌కార్డుల కోసం పలువురు తెల్ల కాగితాలపై దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఏవో వినోద్‌కుమార్ తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో ర ఘురామకృష్ణ, మండల ప్రత్యేకాధికారులు ఇస్మాయిల్, బాలకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శివరాత్రి కవిత, నవ్య, గట్టు మంజుల, అరుణాఐలయ్య, నాయకులు తిరుపతిరెడ్డి, సురేందర్‌రెడ్డి, రాములు, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పల : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండలంలోని నాలుగు గ్రామాల్లో 1113 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. చినమడూరు, రాంభోజీగూడెం, కామారెడ్డిగూడెం, గొల్లపల్లి గ్రామాల్లో ప్రజలు ఆరు గ్యారెంటీల అకోసం దరఖాస్తులు సమర్పించారు. తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో ఉమామహేశ్వర్ రెండు టీమ్‌లుగా విడిపోయి ప్రజాపాలన నిర్వహించారు. చినమడూరులో 1033 కుటుంబాలుండగా 502 దరఖాస్తులు, కామారెడ్డిగూడెంలో 862 కుటుంబాలుండగా 405 దరఖాస్తులు, రాంభోజీగూడెంలో 259 కుటుంబాలుండగా 72 దరఖాస్తులు, గొల్లపల్లిలో 213 కుటుంబాలు ండగా 72 మంది దరఖాస్తు చేసుకున్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని వనపర్తిలో 645 కుటుంబాల కోసం 6 కౌంటర్లను ఏర్పాటు చేయగా 365 దరఖాస్తులు అందాయి. కొత్తపెల్లిలో 378 కుటుంబాల కోసం 4 కౌంటర్ల ఏర్పాటు చేయగా 193 దరఖాస్తులు, నాగారంలో 328 కుటుంబాలకు 3 కౌంటర్లు ఏర్పాటు చేయగా 191 దరకాస్తులు, మందోనిగూడెంలో 140 కుటుంబాల కోసం 2 కౌంటర్లు ఏర్పాటు చేయగా 114 దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో స్పెషలాఫీసర్ లత, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్,ఎంపీవో మల్లికార్జున్, డాక్టర్ కురుణాకర్‌రాజు, అనిత, ఏపీఎం శంకరయ్య, ఏఈలు శంకరయ్య, శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి, సూపరెండెంట్ సీతారాం నాయుడు,సర్పంచ్‌లు చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి, ఉంగరాల శ్రీధర్, తుంగ స్రవంతినాగరాజు,సత్యనారాయణ, బొట్ల భాస్కర్, పంచాయితీ కార్యదర్శులు రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, సీతారాంనాయక్, ప్రవల్లిక ,ఏవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ కిశోర్, రాకేశ్,సూపర్‌వైజర్ సురేశ్, అంగన్‌వాడీ టీచర్లు గంగ, ఉమ, రేణుక, శ్రీలత, నిర్మల,వెంకటలక్ష్మి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : ప్రజాపాలనలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో 3442 కుటుంబాలకుగాను 1115, శివునిపల్లిలో 1730 కుటుంబాలకుగాను 761 దరఖాస్తులు వచ్చాయని మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, అదనపు ప్రత్యేకాధికారి జిల్లా వైద్యవిధాన పరిషత్ అధికారి డాక్టర్ సుగుణాకర్ రాజు తెలిపారు. 'ప్రజాపాలన'ను ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వాకాటి కరుణ, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ పరిశీలించి, వివరాలను ఆర్డీవో వాసం రామ్మూర్తిని అడిగి తెలుసుకన్నారు. జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ విజయ్‌కుమార్, ఎంపీవో సుధీర్‌కుమార్, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, ఏపీవో ప్రేమయ్య, ఆర్ఐ రవీందర్, సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, శివునిపల్లి తాత్కాలిక సర్పంచ్ బూర్ల విష్ణు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని కూనూరు, తమ్మడపల్లి(జీ) ప్రజల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలని జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, ఎంపీపీ రడపాక సుదర్శన్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇల్లందుల కుమార్, అన్నపు పద్మ, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్‌బాబు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా పంచాయతీ అధికారి, నియోజక వర్గ ప్రత్యేకాధికారి రంగాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని విస్నూరు, చీమలబావి తండా, నర్సింగపురం తండా, హత్యా తండా, తిరుమలగిరి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వమే లబ్ధిదారులకు దరఖాస్తు ఫారాలను అందజేస్తుందన్నారు. పైరవీకారులకు తావు లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీవో పీడీ మొగిలప్ప, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్‌కుమార్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, సర్పంచ్‌లు నకీర్త యాకయ్య, మాటూరి యాకయ్య, బానోత్ మహేందర్, భూక్యా శ్రీనివాస్, బక్క పుల్లయ్య, కోడిశాల యాదగిరి, గుగులోత్ వసంత, రాములమ్మ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల, మల్కాపూర్ గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల స్పెషల్ ఆఫీసర్ కోర్నెల్, అడిషనల్ స్పెషల్ ఆఫీసర్ రమేశ్ మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మాధుసూదనాచారి, పంచాయతీ కార్యదర్శిలు శేషుకుమార్ పాల్గొన్నారు.

నర్మెటలో ప్రజాపాలన దరఖాస్తుల కోసం ఎగబడుతున్న జనం

ప్రజాపాలన దరఖాస్తులందక పాట్లు

నర్మెట : రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీల కోసం ప్రజలు దరఖాస్తు చేసేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం నర్మెటలో దరఖాస్తులు లభించక ప్రజలు నానా పాట్లు పడ్డారు. సంబంధిత అధికారులు ప్రజాపాలన దరఖాస్తులు సరఫరా చేసినా అవి అందరికీ అందలేదు. కింది స్థాయి సిబ్బంది పంపిణీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దరఖాస్తులు లేక ఇబ్బంది పడ్డారు. సిబ్బంది దరఖాస్తులు అందిస్తుంటే ప్రజలు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఎస్సై శ్రీకాంత్‌యాదవ్ గ్రామపంచాయతీకి చేరుకొని ప్రజలు క్యూలైన్‌లో వచ్చేలా సహకరించాలని కోరారు.

అర్హులకు సంక్షేమ పథకాలందించాలి : పల్లా

బచ్చన్నపేట, డిసెంబర్ 29 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా, అర్హులైన పేదలందరికీ అందించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పోచన్నపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పల్లా మాట్లాడుతూ అధికారులు పర్యవేక్షించి నిజమైన బ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని కోరారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రజాపాలనలో పాల్గొని ప్రజలకు అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి అరుణ, నాయకులు గూడ సిద్ధారెడ్డి, తుప్పతి శ్రీనివాస్, ఐలయ్య, భాస్కర్, బాలకృష్ణ, సిద్ధార్థ, కాంపాని మహేందర్‌రెడ్డి, షాబోద్దీన్, సాగర్, బుచ్చిరాములు, మదన్ పాల్గొన్నారు.


దేవరుప్పుల : కామారెడ్డిగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ సావిత్రి

పాలకుర్తిరూరల్ : నర్సింగపురం తండాలో మాట్లాడుతున్న డీపీవో రంగాచారి


జనగామ రూరల్ : గానుగుపహాడ్‌లో దరఖాస్తుదారులకు రసీదు ఇస్తున్న జడ్పీ సీఈవో అనిల్‌కుమార్

అభివృద్ధిలో పోటీ పడుదాం..

- ఎన్నికల వరకే రాజకీయాలు
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జనగామ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ప్రమాణం


మున్సిపల్ కౌన్సిల్‌లో ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ప్రమాణం చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

జనగామ, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : 'ఎన్నికల వరకే రాజకీయాలు చేద్దాం..ఆ తర్వాత అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పనిచేసి ఎన్నుకున్న ప్రజలకు సేవ చేద్దాం..' అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి పాల్గొన్న ఆయన కౌన్సిల్‌లో ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారి మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వచ్చిన పల్లాను కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పట్టణీకరణ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఫలితంగానే దేశంలోనే తెలంగాణకు 18 అవార్డులు దక్కాయని తెలిపారు. ఫాస్ట్ మూవింగ్ సిటీగా జనగామ మున్సిపల్‌కు దేశంలోనే 3వ స్థానం దక్కిందన్నారు. అభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని, తెలంగాణ ఏర్పడిన తర్వాతనే జనగామ పట్టణం అద్భుతమైన అభివృద్ధి సాధించిందన్నారు. పట్టణ అభివృద్ధి కుంటుపడిందన్న కాంగ్రెస్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే సమాధానం ఇస్తూ 15 ఏండ్ల నాటి జనగామకు ఇప్పటి జనగామకు వ్యత్యాసం ఉన్న సంగతి మీ కండ్ల ముందున్నదని అన్నారు. తాను ఎమ్మెల్సీగా జనగామ మున్సిపల్‌కు ఫండ్ ఇచ్చానని గుర్తుచేసిన పల్లా ప్రజాపాలన తర్వాత మున్సిపల్‌లో వార్డుల వారీగా అధికారులతో సమీక్షిస్తామని చెప్పారు. వివిధ అభివృద్ధి పనులకు విడుదలైన నిధులు, ఖర్చుచేసివి, పెండింగ్ పనులు, వాటికి కారణాలను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తిచేసేలా చూస్తానని చెప్పారు. మున్సిపల్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులు, నిధులు ఉన్నా వాటి మంజూరు కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సంక్రాంతి తర్వాత తొలి ప్రాధాన్యతగా జనగామ పట్టణానికి సరఫరా అవుతున్న నీటిని శుద్ధి చేసి ప్రజలు తాగే అంశంపైన శ్రద్ధ పెడుతానని చెప్పారు. పట్టణంలో ఇంకా రోడ్లు, డ్రైనేజీలు బాగు చేసుకోవాల్సి ఉందని, పట్టణ సందర్శీకరణ, అభివృద్ధిపై గత ప్రభుత్వం బ్రహ్మాండమైన ప్రగతి సాధించిందని, పెరుగుతున్న జనాభా, గృహ సముదాయాలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేద్దామన్నారు. కౌన్సిల్ సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ ఫ్లోర్‌లీడర్లు రాంచందర్, హరిశ్చంద్రగుప్తా సహా వివిధ వార్డుల కౌ న్సిలర్లు లేవనెత్తిన అంశాలపై ఎమ్మెల్యే పల్లా మాట్లాడు తూ తాను తొలి సమావేశానికి హాజరైన దృష్ట్యా సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై అవగాహనకు వచ్చిన తర్వాత మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రధానంగా పట్టణ వార్డుల్లో కోతులు, కుక్కల బెదడపై సభ్యుల ఆందోళనను ప్రస్తావించిన ఎమ్మెల్యే వీటిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కోతుల బెడద నివారణ కోసం కుటుంబ నియంత్రణ చర్యలకు ఊరి బయట ప్రత్యేంగా 20ఎకరాల వనాన్ని కేటాయించడం, కుక్కలను పట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చెర్మన్ మేకల రాంప్రసాద్ , ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన దివ్యాంగుల సంఘం నాయకులు

ఎమ్మెల్యే కడియంను కలిసిన నాయకులు

లింగాలఘనపురం, డిసెంబర్ 29 : దివ్యాంగుల సంఘం నాయకులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం హనుమకొండలో కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీహరి ఘన విజయం సాధించడంపై అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వడిగం ఆంజనేయులు, రావుల సత్యనారాయణ, నకీర్తి మల్లేశం, సురేశ్‌రెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి పెళ్లి రోజు శుభాకాంక్షలు

దేవరుప్పుల, డిసెంబర్ 29: పాలకుర్తి నియోజక శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీరెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆమెకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని సీతారాంపురం సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు రెడ్డిరాజుల రమేశ్ నేతృత్వంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీతారాంపురం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రతన్, నాయకులు నర్సయ్య, వెంకటయ్య, పుల్లయ్య, నరేశ్, నాగరాజు, జహంగీర్, హరీశ్ ఉన్నారు.

కడవెండిలో తిరుకుటుంబం వేడుకలు

దేవరుప్పుల, డిసెంబర్ 29: మండలంలోని కడవెండిలో తిరుకుటుంబం 118వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 118ఏళ్ల క్రితం క్రైస్తవ కుటుంబాలు కడవెండికి వచ్చి ఆనాడే చర్చి నిర్మించారు. క్రిస్మస్ పండుగను సాధారణంగా జరుపుకునే వీరు తిరుకుటుంబం వేడుకలను రెండు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో విచారణ గురువు ఫాదర్ ఆనంద్ నేతృత్వంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రతిమతో శోభాయాత్ర నిర్వహించారు.

కడవెండిలో తిరుకుటుంబం చర్చిలో ఫాదర్ ఆనంద్‌తో క్రైస్తవ కుటుంబాలు

హుండీ ఆదాయం రూ 9.33లక్షలు

చిల్పూరు, డిసెంబర్ 29 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలను శుక్రవారం దేవాదాయ సిబ్బంది లెక్కించారు. నాలుగు నెలల 15 రోజులు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 9,33,053 ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవాదాయ శాఖ నల్లగొండ జిల్లా హుండీల పర్యవేక్షణ అధికారిని బీ సుమతి, అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

'మహిళ లకు అవకాశాలివ్వాలి'

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 29 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు టికెట్ల కేటాయింపులో అవకాశం కల్పించాలని తెలంగాణ బీసీ, బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్ కాంగెస్ పార్టీని కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ లోక్ సభ స్థానంలో పోటీకి మాజీ కార్మిక శాఖ కమిషనర్, అంతర్జాతీయ క్రీడాకారిణి కురాకుల భారతికి టికెట్ ఇవ్వాలని ఆయన కోరారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కడియం పరామర్శ

ప్రభాకర్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం, ముత్తిరెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 29 : ఉమ్మడి వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మండల కేంద్రానికి చెందిన చింతకుంట్ల ప్రభాకర్‌రెడ్డి (81) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతదేహం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, సింగపురం ద యాకర్, గన్ను నర్సింహులు, కూడా మాజీ డైరెక్టర్ ఆకు ల కుమార్, బీఆర్ఎస్వీ నియోజక వర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, దిశ కమిటీ సభ్యుడు మాలోత్ రమేశ్ నాయ క్, పార్శి రంగారావు, అంబటి కిషన్ రాజు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని విశ్వనాథపుం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుర్రపు నర్సింహా బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్